
వెన్నెల పయనం
జ్యోతిరాజ్ భీశెట్టి

# నా చేయి అందుకో.....

ఓ ప్రియా!
ఖైదీలా నీ చుట్టూ గీసుకున్న
ఆ గీతను దాటి నా చేయి అందుకో...
నీకు ఈ అందమైన ప్రకృతిని
నా కళ్ళతో చూపిస్తా...
ఆ కల్లోలపు కడలిని సైతం
సుతిమెత్తని మనసుతో ప్రశాంతంగా
వీక్షించే ధైర్యాన్ని అందిస్తా...
బాధల బరువుతో నిండిన మనసుతో
మాటరాని పెదవులకు
ఆప్యాయతల అమృతాన్ని
గోరుముద్దలుగా మార్చి అందిస్తా...
మంచు గడ్డలాంటి జీవితం
హిమబిందువులుగా కరిగిపోకుండా
ఎలా గడపాలో నేర్పిస్తా...



# తొలి వలపు



నిను చూసిన తొలి నిమిషాన
ఎదలో మెదిలింది ఒక తలపు
నీకై వేచి చూసిన ప్రతీక్షణం
ఏదో కలిగింది మై మరపు
నీకొరకు ఎపుడూ
తెరచి ఉటుంది నా గుండెతలుపు
నిదురించే వేళ పదే పదే
వినిపిస్తుంది నీ పిలుపు
నా జీవిత గమ్యాన్ని
మార్చుతుంది ప్రతీ మలుపు
నీ ప్రేమామృతం కోసం
నాకెన్నేళ్ళీ ఎదురుచూపు
నే తరచి చూసిన నిమిషాన
మదిలో కలిగింది తొలి వలపు
ఏదేమైనా అనుభవం అనేది
జీవిత గమ్యాలకు మేలు కొలుపు!

# ఎడబాటు

నీ పరిచయం వసంతంలో
కోయిల పాటవంటిది
కోయిలపాట వినేది సంవత్సరంలో ఒక్క ఋతువులోనే
అయినా దానిని మరువలేం!
నీవు మిగిల్చిన ఈ ఎడబాటు
నాకొక సునామీ వంటిది
సునామీ ఒక్కసారే వచ్చినా అది
చేసిన లోటు ఎప్పటికీ తీరనిది!



**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Vennela+Payanam**

* * *